
పీహెచ్‌సీల్లో కీలక పోస్టులు ఖాళీ 8లో..

వైభవంగా పల్లవోత్సవం, వసంతోత్సవం 7లో..

ప్రవేశాల పెంపునకు కసరత్తు



ప్రచారం చేస్తున్న లెక్చరర్లు

- ప్రభుత్వ అనుబంధ రంగాల నుంచే పోటీ అధికం
- వేసవిలో జూనియర్ లెక్చరర్ల స్పెషల్ డ్రైవ్
- ఇంటింటికీ వెళ్లి ప్రచారం
- పల్లెల్లో ఇంటర్ లెక్చరర్ల కార్యాచరణ
- జిల్లా వ్యాప్తంగా అందుబాటులో తొలి సంవత్సరం సుమారు 3,500 సీట్లు

జగిత్యాల, మే 19 (ఆంధ్రజ్యోతి): రానున్న విద్యా సంవత్సరంలో జూ నియర్ కళాశాలల్లో ప్రవేశాలను పెంపొందించడానికి కసరత్తులు జరుగు తున్నాయి. ఇందుకు అనుగునంగా ప్రస్తుత వేసవిలో జూనియర్ లెక్చరర్లు కళాశాలల్లో ప్రవేశాల పెంపునకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. జూని యర్ లెక్చరర్ల పల్లె బాట, వసతులపై అవగాహన కల్పించడానికి చేస్తున్న ప్రయత్నాలు, ఇంటింటి ప్రచారంతోనైనా ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలు పె రుగుతాయని సంబంధిత వర్గాలు ఆశపడుతున్నాయి. జూనియర్ కళా శాలలో ప్రవేశాలను పెంచడానికి లెక్చరర్లు పల్లెల్లో పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో తమ పిల్లలను చేర్పిం చాలని అభ్యర్థిస్తున్నారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా ఇంటర్ కళాశాలలో వసతులు, లెక్చరర్లు ఉన్నారని, ఉన్నతమైన ఫలితాలు సాధించవచ్చని, మౌలిక వసతులు, అన్ని విధాల సదుపాయాలు ఉన్నాయని తల్లిదండ్రుల్లో ధీమా కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగు తున్న స్పెషల్ డ్రైవ్‌తో ఇంటర్‌లో ప్రవేశాలు పెంచాలన్న ప్రభుత్వ సం కల్పం ఏ మేరకు సఫలీకృతమవుతుందోనన్న చర్చలు విద్యా వర్గాల్లో చోటుచేసుకుంటున్నాయి.

● జిల్లాలో ఇంటర్ విద్యా పరిస్థితి..

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు కస్తూర్బా, ఇతర గురుకుల జూనియర్ కళాశాలలు 47 వరకు ఉన్నాయి. ఇందులో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 13 మోడల్ కళాశాలలు, 5 మైనార్టీ జూనియర్ కళాశాలలు, 5 కస్తూర్బా జూనియర్ కళాశాలలు, 3 మహాత్మ జ్యోతి రావు బాపులే జూనియర్ కళాశాలు, 6 గురుకుల జూని యర్ కళాశాలలున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సుమారు 3



ఇంటింటా ప్రచారం చేస్తున్న లెక్చరర్లు

వేల మంది ప్రథమ సంవత్సర విద్యార్థులు, 3,335 మంది ద్వితీయ సంవ త్సర విద్యార్థులు అభ్యసిస్తున్నారు. సుమారు రెండు వేల వరకు రెసిడె న్షియల్, మైనార్టీ, బీసీ తదితర జూనియర్ కళాశాలల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయి.

● ప్రభుత్వ అనుబంధ రంగాల నుంచే పోటీ అధికం..

గురుకులాలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలల్ని కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు విద్యార్థులు మొగ్గు చూపడం లేదని అధ్యాపకులు అంటున్నారు. ప్రభుత్వ అనుబంద యాజమాన్యాల పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలతో పాటు ఆదర్శ కళాశాలలు, కేజీబీవీల సంఖ్య ఎక్కువగా ఉండడంతో గ్రామీణ విద్యార్థులు వసతి గృహం ఉన్న కళాశాలల్లో చేరేందుకు ఇష్ట పడుతు న్నారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ప్రిన్సిపాల్స్

● కార్పొరేట్‌కు దీటుగా ప్రయత్నాలు..

పేద విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గించేందుకు, కార్పొరేట్‌కు దీటుగా విద్యను అందించేలా ప్రభుత్వ చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా నే ఉచిత పాఠ్య పుస్తకాలు, ఫీజు లేకుండా ప్రవేశాలు పొందేందుకు అవ కాశం కల్పిస్తున్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత విద్యాబోధన, పరీక్ష సమయంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవడంతో పాటు వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించడం వంటి అంశాలను లెక్చరర్లు సవివరంగా తెలుపుతున్నారు. అంతేకాదు, ఎంసెట్, ఐఐటీ, నీట్ వంటి ఉన్నత పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతుల గురించి కూడా తె లియజేస్తున్నారు. ముఖ్యంగా వివిధ ఆర్థిక కుటుంబ కారణాలతో పదో త రగతి వరకే కొంతమంది ఆడపిల్లలు చదువు మధ్యలోనే ఆపేయాల్సి వ స్తోంది. అలాంటి వారి తల్లిదండ్రులకు తమ పిల్లలు బాగా చదువుకొని జీ వితంలో ఉన్నతంగా ఎదగడానికి ఎలాంటి అవకాశాలున్నాయో వివరి స్తున్నారు. పక్షం రోజులుగా జూనియర్ లెక్చరర్ల కాంపెయినింగ్ జోరుగా జరుగుతోంది.

నేతృత్వంలో లెక్చరర్లు ఇంటింటికి వెళ్లి ప్రవేశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

● కళాశాలల్లో ప్రారంభమైన అడ్మిషన్లు..

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు 2024-25 విద్యా సంవత్సరానికి జూన్ 1వ తేదీ నుంచి ప్రారంభించాలని ఇంటర్ విద్యాశాఖ ఇప్పటికే నిర్ణయించింది. ప్రథమ సంవత్సరం ప్రవేశాలను ముమ్మరంగా జరిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గ్రామీణ జిల్లా జగిత్యాలలో ప్రవేశాలు కల్పించేందుకు సంబంధిత ప్రిన్సిపాల్స్ స న్నద్ధం అవుతున్నారు. ఇందుకోసం ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను చేర్పుకునేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు అధికారులు వివరిస్తున్నారు.

● వసతులపై విస్తృతంగా ప్రచారం..

జిల్లాలోని పల్లెలు, పట్టణాలల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి అధికశాతం పిల్లలను చేర్పించేందుకు ప్రవేశాలు పెంచేందుకు స్పెషల్ కాంపెయినింగ్ నిర్వహించాలని ప్రిన్సిపల్స్ ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి అనుగుణంగా కొందరు లెక్చరర్లు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ కళాశాలల్లో లభించే సౌకర్యాల గురించి వివరిస్తున్నారు. వీటిలో చేరడం ద్వారా విద్యార్థులకు కలిగే ప్రయోజనాలేమిటి, రాయితీలేమైనా ఉన్నాయా.. వంటి అంశాలను వివరిస్తున్నారు. ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు పలు కళాశాలల్లో ఉర్దూ మీడియం కోర్సులున్నాయి. పలు ఒకేషనల్ కోర్సులను సైతం అందుబాటులో ఉంచారు. కళాశాలల్లో ఉన్న వసతులు, ఇతర సదుపాయాలను వివరిస్తూ ప్రవేశాలు పొందేలా ప్రోత్సహిస్తున్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలి

- నారాయణ, జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు ప్రవేశాలు పొందాలి. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలి. అన్ని సౌకర్యాలతో కూడిన విద్యా బోధన కల్పిస్తున్నాం. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు జూన్ 1 నుంచి తరగతులను ప్రారంబిస్తాం. అదే నెలలో ప్రవేశాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలం

పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న హరి అశోక్ కుమార్

జగిత్యాల, మే 19 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభు త్వం సానుకూలంగా ఉందని పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షు డు హరి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అసోసియేషన్ కా ర్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పెన్షనర్ల వివిధ సమ స్యలను ఇటీవల హైద్రాబాద్‌లో సీఎస్ శాంతి కుమారి, సీఎంవో కార్యదర్శి శే షాద్రిల దృష్టికి అసోసియేషన్ నాయకత్వం తీసుకవెళ్లామన్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు, పెన్షనర్లకు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయన్న అంశాన్ని వివరించగా సానుకూలంగా స్పందించారన్నారు. ఆ ర్థికపరమైన అంశాలను పరిశీలించి పెండింగ్ డీలు, మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గౌరిశెట్టి విశ్వనాథం, ప్రకాశ్, యా కూబ్, అశోక్, సత్యనారాయణ, రాజేశ్వర్, పబ్బ శివానందం, రాజ్ మోహన్, లక్ష్మీ నారాయణ, సైఫోద్దిన్, గం గాదర్, యాకూబ్ పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే ఎయిడ్స్ నివారణ

జగిత్యాల డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్



క్యాండిల్ ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

జగిత్యాల, మే 19 (ఆంధ్రజ్యోతి): అప్రమత్తతో వ్యవహరించడం వల్ల ఎయి డ్స్ వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని జగిత్యాల డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మోతే వాడ మిషన్ కాంపౌండ్ కేంద్రంలో ఇంటర్ నేషనల్ క్యాండిల్ లైట్ మోమోరియల్ కార్యక్రమాన్ని ని ర్వహించారు. ఎయిడ్స్‌తో చనిపోయిన వ్యక్తులకు నివాళులు అర్పించారు. ఎయి డ్స్‌తో బాధపడుతున్న వ్యక్తులు సైతం మంచి ఆహార అలవాట్లు, సరియైన మందులు వాడడం వల్ల ఎక్కువ కాలం జీవించి ఉండే అవకాశాలు న్నా యన్నారు. ఈకార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

మేడిపల్లి, మే 19: కొనుగోలు కేంద్రాల్లో పోసిన రైతుల ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ నేత వి కాస్‌రావు ప్రభుత్వన్ని కోరారు. అకాల వర్షల కారణంగా తడిసిన ధన్యాంను కోనుగోలు చేయాలని తేమ వచ్చిన ధాన్యంను కోనుగోలు చేయడంలేదని, తరుగు పేరుతో కోతలు విధిస్తున్నారని రైతులు అవేదన వ్యక్తం చేశారు. రైతు బరోసా క్వింటాలుకు రూ 500 బోనస్, రూ 2 లక్షల రుణమాఫీ అని చెప్పి రైతులను మొసం చేశారని అన్నా రు. అధికారులు స్పందించి ధాన్యంను వెంటనే కోనుగోలు చేయాలని లేకుంటే అందోళనలు చేస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముంజశ్రీనివాస్ గౌడ్, క్యాతం దశరథరెడ్డి, ఎస్ఎన్‌రెడ్డి, ధర్మరెడ్డి, ఇబ్రాయి ల్, రవి పాల్గొన్నారు.



కట్లకుంటలో రైతుతో మాట్లడుతున్న వికాస్‌రావు

ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ భవనాలు

ఇబ్బందులు పడుతున్న స్త్రీ శక్తి, ఉపాధి హామీ కార్యాలయ అధికారులు



ధర్మపురి స్త్రీ శక్తి, ఉపాధి హామీ కార్యాలయం నూతన భవనం

ధర్మపురి, మే 19: ధర్మపురి మండల కేంద్రంలో స్త్రీ శక్తి, ఉపాధి హామీ కార్యా లయ నూతన భవనం ప్రారంభానికి నోచుకోవటం లేదు. దీంతో ఆ రెండు కార్యా లయాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది ఇబ్బందులకు గురువుతున్నారు. పదేళ్ల క్రితం జాతీయ రహదారి 63 సమీపంలో గల ఒక కుంట శిఖం భూమిలో ఈ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఈ భవన నిర్మాణ పనుల కోసం రూ 25 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు అయ్యాయి. ఇందు కోసం అప్పటి ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ శిలాఫలం వేసి శంకు స్థాపన చేశారు. ఈ పనుల కోసం టెండర్లు నిర్వహించగా పనులు దక్కించుకున్న కంట్రాక్టర్ ఆధునిక వసతులతో ఈ భవనం కింది అంతస్తులో ఒక హాల్, మూడు గదులు, అటాచ్డ్ బాత్ రూమ్, ఇతరత్రా సౌకర్యాలు కల్పించి పనులు పూర్తి చేశా రు. అలాగే కార్యాలయం భవనం ఎదుట ఒక బోర్‌వెల్ వేసి, ప్లాట్ ఫారం కూడ నిర్మించారు. ఈ భవనంలో హాల్‌లో మాతా శిశు సంరక్షణ కేంద్రం భవన నిర్మాణ పనుల కోసం కంట్రాక్టర్ అందులో ఉన్న కొన్ని గదులు సామగ్రి నిల్వ కోసం వా డుకుంటున్నారు. ఈ భవనం పై అంతస్తులో గోడలు నిర్మించి, ఒక గది నిర్మాణం పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈ కార్యాలయ భవనాలకు వెళ్లేందుకు రహదారి లేదు. ప్రహరీ కూడ నిర్మించలేదు. బోర్‌వెల్ ఉన్న కరెంట్ మోటార్ బిగించలేదు. జాతీయ రహదారి నుంచి ఒక రోడ్డు వేయించాల్సి ఉంది. ప్రస్తుతం ఐకేపీ కార్యాల యం మండల సమాఖ్య భవనంలో, ఈజీఎస్ కార్యాలయం మండల ప్రజా పరిష త్ కార్యాలయ భవనం పైన అంతస్తులో కొనసాగుతున్నాయి. ఆయా కార్యాల యాల్లో గదులు, వసతుల కొరత వల్ల పనులు నిర్వహణ అధికారులు, సిబ్బందికి ఇ బ్బందిగా మారింది. ఐదు ఏళ్ల కిత్రం కంట్రాక్టర్ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించారు. ప్రజా ప్రతినిధులు, పాలకులు చొరవ తీసుకుని వెంటనే కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించాలని పలువురు స్వశక్తి సంఘాల మహిళలు, ఈజీఎస్ కూలీలు కోరుతున్నారు.

సమావేశాల కోసం వసతి బాగుంటుంది

ఐకేపీ ఏపీఎం వై. రమాదేవి



ధర్మపురి జాతీయ రహదారి సమీపంలో గల స్త్రీ శక్తి, ఉపాధి హామీ కార్యాలయ నూతన భవనం మండల సమాఖ్య, వీఏవోల సమావేశాలు, కార్యాలయ పనుల నిర్వహణ కోసం ఎంతో సౌక ర్యంగా ఉంటుంది. ఐదేళ్ల క్రితం ఈ భవవ నిర్మాణ పనులు పూర్తి చేసి కంట్రాక్టర్ ప్రభుత్వానికి అప్పగించారు. ప్రహరీ నిర్మా ణం చేపట్టి, బోర్‌వెల్‌కు కరెంట్ మోటార్ బిగించాలి. వెంటనే కార్యాలయ భవనాన్ని ప్రారంభించాలి.

ఆధునిక వసతులతో భవన నిర్మాణం

ఈజీఎస్ ఏపీవో సృజన్



ధర్మపురి జాతీయ రహదారి సమీపంలో గల స్త్రీ శక్తి, ఉపాధి హామీ కార్యాలయ నూతన భవనం ఆధునిక వసతులతో నిర్మిం చారు. ప్రస్తుతం మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనం పై అంతస్తులో గల హాల్‌లో కొనసాగుతున్న ఈ కార్యాలయంలో సిబ్బందికి ఇబ్బందిగా ఉంది. వెంటనే నూతన భవనాన్ని ప్రారంభించాలి.

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం

మల్యాల, మే 19: వరిధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని బీజేపీ నాయకులు విమర్శించారు. మల్యాలలో విలేఖరులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యంను ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను రైతులకు వెంటనే అందించి రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోల్లు పూర్తి చేయా లని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మండల శాఖ అధ్యక్షుడు నేరెళ్ల శ్రావణ్‌కుమార్, మహిళా మోర్చా జిల్లా ఉపా ధ్యక్షురాలు మామిడి చైతన్య, నులుగొండ సురేష్, పిల్లి రాజశేఖర్, అవుదుర్తి రమ, చక్రంగౌడ్, నీలం రవి, వేణుగోపాల్, నల్ల జీవన్‌రెడ్డి, గుర్రం శ్రీధర్‌గౌడ్, గోపిరెడ్డి, ఆనందం, మహేష్, శేఖర్ పాల్గొన్నారు.

ప్రోత్సాహంతోనే కళాకారులకు గుర్తింపు

మల్యాల, మే 19: కళాకారులకు ప్రోత్సాహంతోనే గుర్తింపు లభిస్తుందని సినినటుడు, నిర్మాత కట్కం లక్ష్మీకాంతం అన్నారు. మల్యాల మండల కేంద్రం లో ఆదివారం మల్యాలకు చెందిన గుగ్గిళ్ల సురేష్ గల్ఫ్‌కు వెళ్లి అక్కడ అనుభ విస్తున్న వేతలపై గల్ఫ్ జిందగీ సాంగ్ రచించి గానం చేయగా లంబాడిపల్లి మైవిలేజ్‌షో టీం అనిల్ జీల, శివ, చందు మండలానికి చెందిన పలువురు కళాకారులతో కలిసి దాన్నియూట్యూబ్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గల్ఫ్ జీవితాలనే కళ్లకు కట్టిన్నట్లు రుపొందించిన ఈ సాంగ్‌ను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. మండలానికి చెందిన కళా కారుల ప్రతిభను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తానని లక్ష్మీ కాంతం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి రాజేశ్వ ర్‌రె డ్డి, బట్టు పవన్, కట్కం శ్రీనివాస్, గండె కృష్ణ, మురళీ, దశరథం, కళాకా రులు పొన్నంబక్కుల శ్రీనివాస్, నారాయణ, అనిల్ పాల్గొన్నారు

వైభవంగా వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

జగిత్యాల టౌన్, మే 19: జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వాడలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా మొదటి రోజు ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. అనంతరం వేద పండితుడు నంబి వేణుగోపాల చార్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కర్యాక్రమంలో ఆలయ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

మూడునాళ్ల ముచ్చటేనా..?

●రైతు వేదికల నిర్మాణాల్లో డొల్లతనం.. ●విరుగుతున్న తలుపులు.. ● కొరవడిన పర్యవేక్షణ



వెంకట్రావుపేటలోని రైతు వేదిక

భీమారం, మే 18: గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రై తు వేదికల నిర్మాణంలో డొల్లతనం బయటపడుతోంది. లక్షలాది రూపా యలతో నిర్మించిన రైతు వేదికల నిర్మాణల నాణ్యత ప్రమాణాలపై పర్య వేక్షణ కొరవడిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మనం ఒక ఇంటిని నిర్మించుకోవాలంటే వందేళ్ల నిలబడేలా అన్ని జాగ్రత్తలు తీసుకుని నిర్మిం చుకుంటాం. అలాంటిది ఒక కాంట్రాక్టర్ నిర్మించిన రైతు వేదిక వందేళ్ల కాదు కదా.. ఒక ఏడాది కూడా నిలబడలేదు. ఒక్క గాలివానకే టాప్ లేచి పోయింది. ఉమ్మడి మేడిపల్లి మండలంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎం తో ప్రతిష్ఠాత్మకంగా క్లస్టర్లవారీగా రైతు వేదికల నిర్మాణం చేపట్టింది. ఇం దులో భాగంగా మేడిపల్లి మండల కేంద్రంతో పాటు పోరుమల్ల, మన్నె గూడెం, గోవిందారం, భీమారం మండలంలోని వెంకట్రావుపేటలో నిర్మిం చిన రైతు వేదికలు బాగానే ఉన్నప్పటికీ, వెంకట్రావుపేట గ్రామంలోనిర్మిం చిన రైతు వేదిక మాత్రం అధ్వానంగా మారింది. నాసిరకంగా నిర్మాణం చేపట్టడం వల్లే టాప్ లేచిపోయింది.

●లక్షలాది రూపాయలతో నిర్మించి..

ఒకే మండలం, ఐదు క్లస్టర్లు, ఐదు వేదికలు, ఒక్కొక్కదానికి రూ.24 లక్ష ల వ్యయం. ఇందులో నాలుగు నిలబడ్డాయి. వెంకట్రావుపేటలో ఉన్న రైతు వేదిక మాత్రం గాలివానకు టాప్ లేచిపోవడంతో పాటు తలుపులు పగి లిపోవడంతో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు ఏమేరకు పాటించాడో ఇట్టే అర్థమవుతుంది. అధికారులు సూచించిన సామగ్రినే ఉపయోగిస్తే ఇంత నాసిరకంగా ఎందుకు ఉంటుందని, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ ఉదాసీనంగా ఉన్నారని, కాంట్రాక్టర్ వెనుక ఎవరి హస్తం ఉందని గ్రామ స్థులు పేర్కొంటున్నారు.

●కాంట్రాక్టర్ బాధ్యులు కారా..?


గత ప్రభుత్వం చేపట్టిన రైతు వేదికల నిర్మాణాలపై అధికారులు ప్రత్యే క దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లక్షలు వెచ్చించి నిర్మిం చిన వేదికలకు మరింత నష్టం ఏర్పడే ఆస్కారం ఉందని రైతులు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ పనులు చేసేటప్పుడు సంబంధిత శా ఖ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ పర్యవేక్షణ తప్పనిసరి ఉంటుంది. అలాంటి కేవలం ఒక్క గాలివానకే టాప్ లేచిపోయిందంటే ఆ శాఖ అధికా రుల పర్యవేక్షణ ఏపాటితో ఇట్టే అర్థమవుతుంది. అలాగే ఇంత జరిగి నా కాంట్రాక్టర్ బాధ్యత వహించి తిరిగి నిర్మాణం చేపట్టాల్సిందిగా ఆదేశిం చాల్సిన అధికారులు తమకేం పట్టనట్లు తిరిగి నష్టం జరిగిన చోట పునర్ని ర్మాణం చేపట్టడానికి పంచాయతీ రాజ్ శాఖ నుంచి అంచనా వ్య యం తీసుకుని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు రూ.లక్షా 20 వేల ప్రతిపా దనలు పంపినట్లు మండల వ్యవసాయ అధికారి తెలుపడం కొసమెరుపు.



పైకప్పు లేచిపోయిన రైతు వేదిక

●రైతు వేదిక బోరు మోటార్ మాయం..

రైతు వేదిక నిర్మాణంలో అనేక లోటుపాట్లు ఉన్నాయి. వేదిక వద్ద బిగిం చిన బోర్‌వెల్ మోటార్ మాయం కావడం నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోం ది. సాక్షాత్తు కలెక్టర్ నిధులతో మంజూరు చేసిన బోర్‌వెల్ మోటార్ మాయ మవడం పట్ల గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలి.



ఐదుగురిపై గృహహింస కేసు నమోదు

నెన్నెల, మే 19: అదనపు కట్నం కోసం వేధించిన ఐదుగురిపై ఆదివారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై ప్రసాద్ తెలిపారు. నెన్నెలకు చెందిన మౌనిక (హరిత)తో పెద్దపల్లి జిల్లా గుర్రంపల్లికి చెందిన నాగులమల్యాల రాజుతో 2023లో పెళ్లి జరిగింది. కట్నకానుకలు ఇచ్చి వివాహాన్ని ఘనంగా జరిపిం చారు. వివాహమైన 15 రోజుల నుంచే అదనపు కట్నం తేవాలని భర్త రాజు చిత్రహింసలు పెట్టేవాడని పేర్కొన్నారు. అత్త అమ్మాయి, మామ ఆనందం, ఆడపడుచు బ్రహ్మోజు స్వప్న, ఆమె భర్త రవిబాబు సైతం మౌనికను మానసికంగా వేధించేవారని పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.









కూతురిని కడతేర్చిన తల్లిదండ్రుల అరెస్ట్

● మానసిక స్థితి బాగాలేదని కూతురికి ఉరివేసి హత్య ● వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, మే 19: కన్నకూతురును కడతేర్చిన తల్లిదండ్రులు కటకటాలపాలైన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండ లంలోని నేరెళ్ల గ్రామంలో జరిగింది. జిల్లాలోని తంగళ్లపల్లి మండలం లోని నేరెళ్ల గ్రామంలో కూతురి మానసిక స్థితి బాగాలేదని ఎలాగైనా వదిలించుకోవాలని భావించి ఈ నెల 14న అర్ధరాత్రి ఇంట్లోనే ఉరివేసి హత్యచేశారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో హత్యకు సంబంధించిన వివరాలను విలేకరుల సమావేశంలో ఎస్పీ వెల్లడిం చారు... తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన చెప్యాల ఎల్లవ్వ, నర్సయ్య దంపతులకు ప్రియాంక(24) ఏకైక కుమార్తె. ప్రియాంక ఈ నెల 14న మృతి చెందింది. ఆమె మృతిపై గ్రామస్థులకు అనుమానాలు రావడంతో ఆ సమాచారాన్ని తెలుసుకున్న గ్రామ కార్యదర్శి రాజు తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో భాగంగా కన్నకూతురి మానసిక స్థితి సరిగా లేకపోవడం వల్ల తల్లిదండ్రులే ఉరివేసి హతమార్చారని తేలింది. కూతురు ప్రియాంక మానసిక వ్యాధితో బాధపడుతూ మృతిచెందినట్లు చిత్రీకరించి భర్తకు సమాచారం అందించి మృతదేహాన్ని ఆమె అత్త వారి గ్రామమైన దర్గపల్లికి తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. ప్రియాంక మృతిపై అనుమానం వెల్లువెత్తడంతో ఆమె తల్లిదండ్రులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా సంఘటన గుట్టురట్టయింది. నేరెళ్ల గ్రామానికి చెందిన చెప్యాల ఎల్లవ్వ, నర్సయ్య దంపతులకు ప్రియాంక ఏకైక కుమార్తె. ఏడేళ్లుగా మానసిక వ్యాధితో బాధపడుతోంది. కుమార్తె ప్రియాంకను తల్లిదం డ్రులు ఆస్పత్రులలో చికిత్స చేయించగా కొంత వ్యాధి నయమైంది. దీంతో ప్రియాంకకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని దర్గపల్లి గ్రామానికి చెందిన పృథ్వీ అనే వ్యక్తితో 2020లో పెళ్లిచేశారు. వివాహం అనంతరం ప్రియాంక, పృథ్వీ దంపతులు జీవనోపాధి కోసం కరీంనగర్‌లోని సప్తగిరికాలనీలో నివాసం ఉన్నారు. వీరికి 13 నెలల కుమారుడు ఉన్నాడు. నెల


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

రోజులుగా ప్రియాంక మళ్లీ మానసిక వ్యాధితో బాధపడుతూ అందరిని ఇబ్బంది పెట్టడమే కాకుండా కుమారుడిని కొట్టి కిందపడేయడం చేస్తుందని ఆమె భర్త పృథ్వీ అత్తమామలైన ఎల్లవ్వ, నర్సయ్యలకు చెప్పాడు. దీంతో కూతురు ప్రియాంకను కరీంనగర్ నుంచి నేరెళ్లకు తీసుకువచ్చిన తల్లిదండ్రులు బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయం వద్ద వ్యాధి నయం అవుతుందని మూడు రోజులు ఉంచినా ఎంతకీ నయం కాలేదు. విసిగిపోయిన తల్లిదండ్రులు ప్రియాంకను నేరెళ్ల గ్రామానికి తీసుకువచ్చారు. కూతురు మానసిక వ్యాధి నయం కోసం చికిత్స కోసం తిరగడంతో తల్లిదండ్రులకు అప్పులు పెరిగాయి. దీంతో ఆమెను ఎలాగైనా వదిలించుకోవాలనుకున్న తల్లిదండ్రులు ఈ నెల 14న అర్ధరాత్రి ప్రియాంక ఇంట్లో నిద్రిస్తుండగా నూలు దారంతో ఉరివేసి హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలిందని ఎస్పీ చెప్పారు. ఈ మేరకు కన్నకూతురిని హత్యచేసిన తల్లిదండ్రులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఆయన తెలిపారు. ఈ హత్యను గ్రామస్థుల సమాచారం మేరకు ఛేదించామని వివరించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రూరల్ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్, తంగళ్లపల్లి ఎస్ఐ సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

రామగుండంలో రూ.4కోట్ల చెక్కులు వాపస్

● 5శాతం ఇస్తే బిల్లులు పాస్ ● ఏడాదిగా ట్రెజరీల చుట్టూ తిరుగుతున్న కార్పొరేషన్ కాంట్రాక్టర్లు

కోల్‌సిటీ, మే 19: రామగుండం నగరపాలక సంస్థలో గత ఏడాది అభివృద్ధి పనులు చేసి చెక్కులు తీసుకున్న కాంట్రాక్టర్లకు బిల్లులు పాస్‌కాలేదు. ఏడాది పాటు ట్రెజరీల చుట్టూ తిరిగిన కాంట్రాక్టర్లకు ఆర్థిక సంవత్సరం ముగియడంతో చెక్కుల గడువు ముగిసిందంటూ వాపసు పంపారు. రామగుండం నగరపాలక సంస్థకు చెందిన రూ.4కోట్ల చెక్కులు వాపసు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన 14వ ఆర్థిక సంఘం, ఎస్‌సీ సబ్‌ప్లాన్, పట్టణ ప్రగతి, ఏసీడీపీ నిధులకు చెందిన చెక్కులు ఉన్నాయి. ఇందులో కేవలం పట్టణ ప్రగతికి సంబంధించే రూ.3కోట్ల బిల్లులు ఉండగా 14వ ఆర్థిక సంఘంకు సంబంధించి రూ.1కోటి ఉన్నాయి. చివరికి నియోజకవర్గ అభివృద్ధి నిధులకు సంబంధించి ఏసీడీపీ చెక్కులు కూడా పాస్‌కాలేదు. రామగుండంలో రూ.40లక్షల ఏసీడీపీ చెక్కులు కూడా వాపసు వచ్చాయి. రామగుండం నగరపాలక సంస్థలో మే 2023 నుంచి బిల్లులు పాస్‌కావడం లేదు. మే 2023 నుంచి మార్చి 31, 2024వరకు అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. 143పనులకు సంబంధించి బిల్లులు పాస్‌కాలేదు. ట్రెజరీలో, సంబంధిత హెడ్‌లలో నిధులు లేవనే కారణంగా వీటిని పెండింగ్‌లో పెట్టారు. దీంతో అప్పులు తెచ్చి పనులు చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు వాపసు రావడంతో లబోదిబోమంటున్నారు. ఇప్పటికే ఏడాది వడ్డీలు మీద పడ్డాయని, ఇంకా జాప్యం జరిగితే పెట్టుబడులు పూర్తిగా నష్టపోతామని వాపోతున్నారు.

● రామగుండం నగరపాలక సంస్థకు సంబంధించి వివిధ స్కీముల బిల్లులు పాస్ చేయడంలో ఆర్థికశాఖలో అవకతవకలు చోటుచేసుకుంటున్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో బిల్లుపై 5శాతం కమీషన్ ఇస్తే బిల్లులు పాస్ చేస్తున్నారని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. ఒకే స్కీముకు సంబంధించి కొందరి కాంట్రాక్టర్ల బిల్లులు మే, 2023 నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. అదే స్కీముకు సంబంధించి 2024లో పనులు చేసి మార్చిలో చెక్కులు తీసుకున్న కాంట్రాక్టర్లు హైదరాబాద్‌లోని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో పైరవీలు చేయించుకుంటే బిల్లులు పాసయ్యాయని, తమ బిల్లులు మాత్రం పెండింగ్‌లో పెట్టారని ఆరోపిస్తున్నారు.





ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ మృతి

హుజూరాబాద్, మే 19: హుజూరాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన అల్లి మహేందర్ (58) అనే ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ ఆకస్మికంగా గండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అల్లి మహేందర్‌కు శనివారం రాత్రి ఛాతీలో నొప్పిగా ఉండడంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మహేందర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎల్ఐసీ ఏజెంట్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

రూ.300 అపరాధ రుసుముతో పాలిసెట్ దరఖాస్తుకు చివరిరోజు నేడు

కరీంనగర్ టౌన్, మే 19: పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిసెట్-24కు దరఖాస్తు చేసుకునేందుకు రూ.300 అపరాధ రుసుముతో సోమవారం చివరిరోజని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శ ఆవాస మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనుమతి లేని పాఠశాలల పేర్లు ప్రకటించాలి

భగత్‌నగర్, మే 19: జిల్లాలో అనుమతి లేని పాఠశాలల పేర్లు బహిర్గతం చేయాలని ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రమేష్‌లు డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలల పేర్లు బహిర్గతం చేయకుండా గుర్తింపు ఉన్న పాఠశాలల్లో మాత్రమే తమ పిల్లల్ని చదివించాలని ప్రకటించిన డీఈఓ ప్రకటన సరైంది కాదన్నారు. జిల్లాలో అనుమతి లేని పాఠశాలల పేర్లు ప్రకటించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై నిరసన

● వడ్ల కుప్పపై డీజిల్‌పోసి నిప్పంటించే యత్నం

జగిత్యాలరూరల్, మే 19: ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ రైతులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. జగిత్యాల జిల్లా జగిత్యాల మండలం గోపాల్‌రావుటపేట ఐకేపీ సెంటర్‌లో అదే గ్రామానికి చెందిన అంబటి సందీప్ అనే యువ రైతు తన ధాన్యాన్ని 27 రోజులు గడిచినా అధికారులు తూకం వేయకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ తన వడ్ల కుప్పపైన డీజిల్ పోసి నిప్పంటించే ప్రయత్నం చేశాడు. అక్కడే ఉన్న స్థానిక రైతులు రైతును అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతు సందీప్ మాట్లాడుతూ అధికారులు పట్టించుకోకపోవడంతోనే కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందన్నాడు. తూకం వేయమంటే ఏదో కారణం చెబుతూ ధాన్యం కొనుగోళ్లు చేయడం లేదన్నారు. లారీలు, రైస్‌మిల్‌ను రైతులే మాట్లాడుకోవాలని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారన్నారు. ఐకేపీ సెంటర్‌లో కనీస మౌలిక వసతులులేవని ఆవేదన వ్యక్తం చేశారు. సెంటర్ నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్నవారి ధాన్యాన్ని మాత్రమే త్వరగా తూకం వేస్తున్నారని రైతులు ఆరోపించారు. ఇప్పటివరకు సెంటర్‌లో 30 శాతం కొనుగోళ్లు మాత్రమే జరిగాయని, మిగతా 70 శాతం ధాన్యం ఐకేపీ సెంటర్‌లోనే మగ్గుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. వాతావరణం మార్పుల వల్ల వర్షం వచ్చే అవకాశం ఉండడంతో జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోపాల్‌రావుపేట స్థానిక రైతులు, మహిళలలు పాల్గొన్నారు.

వ్యవసాయ యంత్రాలపై ఆసక్తి చూపని రైతులు

● మండల సమాఖ్యల ఆధ్వర్యంలో కొనుగోళ్లు

● మూలనపడ్డ ట్రాక్టర్, యంత్రాలు

మల్యాల, మే 19: స్వశక్తి మహిళల ఆర్థికాభివృద్ధి, రైతులకు తక్కువ అద్దె ధరలకు వ్యవసాయ యంత్రాలు సమకూర్చడానికి మండల సమా ఖ్యల ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ట్రాక్టర్, పరికరాలపై రైతులు ఆసక్తి చూపడం లేదు. దీంతో లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన వ్యవసాయ యంత్రాలు నిరూపయోగంగా మారాయి. రైతులకు తక్కువ అద్దెపై సాగు చేసుకోవడంకు గాను దున్నడం తదితర వాటి కోసం ట్రాక్టర్, ట్రాలీ , రోటో వేటర్, కల్టివేటర్. వరి నాటు యంత్రాలు తదితరవి జిల్లాలోని 15మండ లాలల్లో గల ఐకేపీ మండల సమాఖ్యల ఆధ్వర్యంలో గత ఏడాది క్రితం రూ.12.67లక్షల వ్యయంతో కొనుగోలు చేశారు. ఈ యంత్రాలను మండల సమాఖ్య ఆధ్వర్యంలో రైతులకు అద్దె ఇవ్వడానికి గాను కొనుగోలు చేయగా వాటి పట్ల రైతులు మక్కువ చూపడం లేదు. అద్దెకు నగదు చెల్లించి తీ సుకెళ్లడం అనాసక్తికి కారణంగా తెలుస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ పను లు చేసిన అనంతరం పంటల దిగుబడి అయ్యాక ట్రాక్టర్ యజమానులకు డబ్బులు చెల్లిస్తుండగా ఇక్కడ మాత్రం ముందు చెల్లింపుల పట్ల రైతులు వీటిని తీసుకెళ్లడం లేదు. మల్యాలలో గల ఈ యంత్రాలను మ్యాడంపల్లికి చెందిన ఓ రైతుకు అద్దెకు ఇవ్వగా అతను సకాలంలో


మల్యాల సెర్ప్ కార్యాలయం వద్ద ట్రాక్టర్, యంత్ర పరికరాలు

అద్దె చెల్లించకపో వడంతో డబ్బుల కోసం మహిళ సమాఖ్య ప్రతి నిధులు, ఐకేపీ అధికారులు, రైతు మధ్య గొడవలు కూడా జరిగాయి. పోలీస్‌స్టేషన్ వరకూ గొడవ వెళ్లే క్రమంలో డబ్బులు చెల్లించినట్లు తెలిసింది. దీంతో వాటి నిర్వహణ మండల సమాఖ్యకు తలకుమించిన భారంగా మారింది.

● భారంగా మెయింటనెన్స్...

ట్రాక్టర్ మెయింటనెన్స్ భారంగా మారుతోంది. ఏడాది క్రితం కొనుగోలు చేసిన ట్రాక్టర్, ట్రాలీ ఇతరాత్ర వ్యవసాయ పరికరాలకు అద్దె ఎడాదికి కేవలం రూ.1.20లక్షలు రాగ వాటి నిర్వహణ ఖర్చులు రూ.30వేల పైగానే అయ్యాయి. పైగా ఆ యంత్రాలు మరింత మరమ్మతులకు గురయ్యాయి. మండల సమాఖ్యల ద్వారా కొనుగోలు చేసిన వీటి డబ్బులతో ఆశించిన ప్రయోజనం రాకపోవడంతో సమాఖ్య ప్రతినిధులు ప్రభుత్వానికి మొరపె ట్టుకోవడంతో ఇటీవల రూ.10లక్షలు, యూనిట్ సబ్సిడీ కింద రూ.4లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయగా మండల సమా ఖ్యల సొమ్ములు తిరిగివచ్చినట్లు అయినప్పటికీ ట్రాక్టర్, వ్యవసా య యంత్రాలు నిరుపయోగంగా మారాయి. వాటిని సద్వి నియో గం చేసుకుంటే మండల సమాఖ్యలకు ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ఉన్నతాధికారులు దీనిపై తగు చర్యలు తీసు కోవాలని పలువురు కోరుతున్నారు.

● రైతులు ఆసక్తి చూపడం లేదు

రాజయ్య, ఏపీఎం, ఐకేపీ మల్యాల

ట్రాక్టర్, ట్రాలీ ఇతర వ్యవసాయ యంత్రాలను అద్దెకు తీసుకెళ్లడా నికి రైతులు ఆసక్తి చూపడం లేదు. దీంతో వాటిని తమ కార్యాలయం వద్దే ఉంచాము. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తగిన అద్దె వస్తేనే యంత్రాలను అద్దెకు ఇవ్వాల్సి ఉంటుంది. రైతులు కూడా సద్వినియోగం చేసుకుంటే మేలుగా ఉంటుంది.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

చందుర్తి, మే 19: కుటుంబ కలహాలతో మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్ప డిన సంఘటన చందుర్తి మండలం ఎనగల్ గ్రామంలో జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఈక శేషవ్వ (45) అనే మహిళ ఇంట్లో కుటుంబ సభ్యు లు నిద్రించిన అనంతరం గదిలోకి వెళ్లి తలుపులు పెట్టుకుని ఉరి వేసుకుని ఆత్మహ త్యకు పాల్పడింది. ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులు లేచి చూసేసరికి తలుపులు పెట్టుకొని, తీయక పోయేసరికి కిటికీలో నుంచి చూడగా ఉరి వేసుకుని కనిపించింది. మృతురాలికి భర్త రవి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్, మే 19: జమ్మికుంట-బిజిగిరి షరీఫ్ రైల్వేస్టేషన్ల మధ్య ఓ గుర్తు తెలియని వ్యక్తి (40) రైలు కింద పడి ఆదివారం మృతిచెందాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. నలుపు రంగు నైట్ ప్యాంట్, నీలి రంగు ఫుల్ షర్ట్, క్రీమ్ కలర్ కట్ డ్రాయర్ అంచుపైన ఎమ్‌ఆర్‌జి ఆర్‌ఈడి అని రాసి ఉంది. ఎడుమ చేయి దండ రెక్క కింద ఒక పుట్టు మచ్చ, నలుపు రంగు వెంట్రుకలు, పిల్లి గడ్డం, చామనచాయతో ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ కెంసారం సంపత్ తెలిపారు.

లారీ, వ్యాన్ ఢీ : ఒకరి మృతి



బ్రిడ్జ్‌పై ఎదురెదురుగా ఢీ కొన్న లారీ, వ్యాన్, రాజేశ్వర్‌రెడ్డి(ఫైల్)

కొడిమ్యాల, మే 19 : మండలంలోని పూడూర్ గ్రామ శివారులో ఉన్న బ్రిడ్జ్‌పై శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత లారీ వ్యాన్ ఢీ కొన్న సంఘటనలో ఒకరు మృతి చెందారు. కొడిమ్యాల ఎస్సై ఎస్. సందీప్ తెలిపిన వివరాల మేరకు కరీంనగర్ రూరల్ మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన దామెర రాజేశ్వర్‌రెడ్డి వ్యాన్‌లో కరీంనగర్‌లో పాలను లోడు చేసుకొని భీంగల్‌కు బయల్దేరాడు. మార్గ మధ్యలో మండలంలోని పూడూర్ గ్రామ శివారులో గల బ్రిడ్జ్ వద్ద రాత్రి (జీజే- 25-యు-9696) నెంబరు గల లారీ ఎదురుగా వస్తున్న పాల వ్యాన్‌ను వేగంగా ఢీకొట్టాడు. దీంతో లారీ అదుపు తప్పి వ్యాన్‌పై పడటంతో వ్యాన్ డ్రైవర్ రాజేశ్వర్‌రెడ్డి(43)కి తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోని మృతి చెందాడు. రాజేశ్వర్‌రెడ్డి భార్య దామెర వనజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ ప్రమాదంతో బ్రిడ్జిపై లారీ బోల్తా పడటంతో రాకపోకలు నిలిచిపోయాయి. కొడిమ్యాల ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామస్థుల సహకారంతో సంఘటన స్థలంలో వాహనాలను క్రేన్‌లతో తొలిగించారు. బ్రిడ్జ్‌పై నుంచి వాహనాలు రాక పోకలు సాగించడానికి పోలీసులు సుమారు 10 గంటలు శ్రమించారు. అనంతరం బ్రిడ్జ్‌పై నుంచి రాకపోకలు పునరుద్ధరించారు.

నాగంపేటలో వ్యక్తి అదృశ్యం


భూమాగౌడ్

గంభీరావుపేట, మే 19: గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన కోళ భూమాగౌడ్ అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. కోల భూమాగౌడ్ ఈనెల 15న బుధవారం గొల్లపల్లికి సామాను తీసుకొని వస్తానని ద్విచక్రవాహనంపై వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. వారి బంధువులు ఎంత గాలించినా భూమగౌడ్ ఆచూకీ లభించలేదు. సమీప బంధువుల గ్రామాలకు వెళ్లి వెతికినా ఫలితం లేకపోవడంతో ఆదివారం పోలీస్ స్టేషన్లో భూమాగౌడ్ కూతురు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

అగ్ని ప్రమాదంలో ఈత వనం దగ్ధం


ఈతవనంలో చెలరేగుతున్న మంటలు

కోరుట్ల రూరల్, మే 19 : మండలంలోని చిన్నమెట్‌పల్లి - వెంకటాపూర్ గ్రామల మధ్యలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో ప్రమాదవశాత్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో ఈత వనం దగ్ధమైనట్లు గ్రామస్థులు, గౌడ సంఘ నేతలు ఆదివారం తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో రైతులు వ్యర్థాలను కాల్చడానికి ప్రయత్నిస్తున్న సమయంలో గాలికి ఆ ప్రాంతంలో ఉన్న ఈత వనంకు అంటుకున్నట్లు వారు తెలిపారు. మంటలను అదుపులోకి తీసుకరావడానికి రైతు లతో పాటు గౌడ సంఘాలు ప్రయత్నం చేసి అదుపులోకి తీసుకవచ్చారు. సుమార్ 300 వరకు ఈత చెట్లు దగ్ధం అయినట్లు గ్రామస్థులు తెలిపారు.

ధర్మపురిలో వైభవంగా పల్లవోత్సవం, వసంతోత్సవం


వసంతోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు


పూజల్లో పాల్గొన్న భక్తులు

ధర్మపురి, మే 19: ధర్మపురి నరసింహ నవరాత్రోత్సవాలు ఏడవ రోజు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో ఉదయం ఆలయ వేదపండి తులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ తదితర వేద మంత్రోచ్చరణల మధ్య ఆలయ అర్చకులు స్వామి వారలకు పురుషసూక్త, శ్రీసూక్త, కల్పోక్త, వ్యాసపూర్వక, శోడ షోపచార పూజ, సహస్ర నామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మన్యసూక్త, రుద్రాభిషేకం, పంచోపనిషత్తులచే విశేష పూజలు, సప్త హారతులు, మహా నివేదన, భజనా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం పల్లవోత్సవం, వసంతోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రధాన ఆలయ మండపంలో అందంగా వివిధ రకాల చెట్ల కొమ్మలతో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. గోధూళి సుమూహూర్తమున అర్చకులు స్వామి వారల ఉత్సవ మూర్తులను ప్రత్యేక పీఠ పైకి తీసుక వచ్చి ఆశీనులు చేశారు. అనంతరం పంచోపనిషత్తుల పారాయణ పూర్వకం గా వేద మంత్రాలు పఠించారు. పంచామృతాలు, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాది కార్యక్రమాలు జరిపి పల్లవోత్సవం, వసంతోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ సూపరిం టెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివా సాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి, నరసింహమూర్తి, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.


స్వామి వారికి విశేష పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

మెడికల్ కళాశాల పనులను అడ్డుకున్న రైతులు

● నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే నిర్మాణం చేపట్టాలి ● హద్దుల కోసం ఏర్పాటు చేసిన కర్రలు దహనం


భవన నిర్మాణాన్ని అడ్డుకుంటున్న రైతులు


మెడికల్ కళాశాల వద్ద హద్దుకర్రలను దహనం చేస్తున్న రైతులు

సిరిసిల్ల రూరల్, మే 19: సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్‌లో మెడికల్ కళాశాల అదనపు భవనాల నిర్మాణాలను రైతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం అడ్డుకున్నారు. నూతన భవనాల నిర్మాణాల హద్దుల కోసం ఏర్పాటు చేసిన కర్రలను తీసి రైతులు దహనం చేశారు. పెద్దూర్ శివారు లోని సర్వేనంబర్ 408లో ఉన్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను గతంలో జీవనోపాధికోసం భూములు లేని వారికి అప్పటి ప్రభుత్వాలు అందించాయి. ఆ భూములపై అధారపడి జీవిస్తున్న రైతులకు గత ప్రభు త్వం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేయడంతో అప్పటి మంత్రి కేటీఆర్, జిల్లా కలెక్టర్ సదురు భూములకు చెందిన రైతులతో సమావేశాన్ని ఏర్పాటుచేసి మరో చోట వాణిజ్య పరమైన భూములను అందిస్తామని హామీ ఇచ్చి మెడికల్ కళాశాల కోసం 40 మంది రైతులకు చెందిన 36 ఎకరాలను తీసుకున్నారు. వెంటనే అందులో మెడికల్ కళాశాలను నిర్మించి ప్రారంభించారు. నష్టపరిహారంతో పాటు ఇచ్చిన హామీ ప్రకారం భూము లను ఇవ్వాలంటూ రైతులు అధికారుల చుట్టుతిరిగినా ఎలాంటి స్పందన లేకపోవడంతో మిగతా భూముల్లో నిర్మాణాలను అడ్డుకుకోవాలని రైతులు నిర్ణయించారు. అయితే గత నెల ఏప్రిల్ నెలలో అదనపు భవనాల నిర్మాణా లను చేసేందుకు కాంట్రాక్టర్ రావడంతో ఈ విషయం తెలుసుకున్న రైతులు అక్కడికి చేరుకొని నిర్మాణాలను అపాలంటూ వారం రోజుల పాటు రైతులు అందోళనలు చేపట్టారు. దీంతో కలెక్టర్ స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవోను అదేశించారు. ఆర్డీవో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి అదే ప్రాంతంలో ఉన్న భూములను రైతులతో కలిసి ఆర్డీవో రమేష్ పరిశీలించి అందులో భూములను అందిస్తామని హామీ ఇచ్చినా ఎలాంటి ఫలితం లేదు. భవనాలను నిర్మించేందుకు కాంట్రాక్టర్ ఆదివారం అక్కడి చేరుకుని నాగుల లక్ష్మికి చెందిన భూమిలో హద్దులను ఏర్పాటు చేయడంపాటు నిర్మాణాలకు అవసరమైన సామగ్రిని వేయడంతో ఈ విషయం తెలుసుకున్న రైతులు అక్కడికి చేరుకుని హద్దులను వేయకుండా అడ్డుకున్నారు. హద్దుల కోసం ఏర్పాటు చేసిన కర్రలను తొలగించి అక్కడే దహనం చేశారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ సలేంద్రి బాలరాజుయాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఉలిసే తిరుపతి, నాగుల లక్ష్మీ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

బీర్‌పూర్,మే 19:బీర్‌పూర్ మండలంలోని నర్సింహుల పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి 14 క్వింటాల్ రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై గౌతమ్ తెలిపారు. బీర్‌పూర్ గ్రామానికి చెందిన కోట సంతోష్ అనే వ్యక్తి నర్సింహులపల్లి గ్రామంలో అక్రమం గా నిల్వ ఉంచిన రేషన్ బియ్యన్ని తరలించడానికి సిద్ధంగా ఉన్నడన్న పక్క సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి 14 క్వింటాల్ రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వీరివెంట ఏఎస్సై గజేందర్, కానిస్టేబుళ్ళు ముత్తయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక



సదస్సులో ప్రసంగిస్తున్న అధ్యాపకుడు మల్లేశం

హుజూరాబాద్‌రూరల్, మే 19: మండలంలోని సింగా పూర్ గ్రామంలోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడి గా పనిచేస్తున్న లింగబత్తిని మల్లేశం అంతర్జాతీయ సదస్సుకు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ హనుమకు మార్ ఆదివారం తెలిపారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఈ నెల 17,18వ తేదీలో జరిగిన అంతర్జాతీయ సదస్సు లో ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు చేస్తున్న సామాజిక సేవపై మాట్లాడి పరిశోధన పత్రాన్ని సమర్పించారు. అంతర్జాతీ య సదస్సుకు ఎంపిక కావడం పట్ల కళాశాల అధ్యాపకు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మానకొండూర్, మే 19 : మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన భారతి కనకవ్వ అనే మహిళ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు స్థానిక సీఐ తెలి పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం లింగాపూర్‌కు చెందిన కనకవ్వకు జ్వరం రావడంతో అదే గ్రామానికి చెందిన మమత అనే ఆర్ఎంపీ వైద్యురాలు వేసిన ఇంజ క్షన్ వికటించి తీవ్ర అస్వస్థతకు గురి అయిందని తెలిపా రు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిం దని సీఐ తెలిపారు.

పెద్దూర్ శివారులో ఇసుక డంప్‌లు


ఇసుకడంప్

సిరిసిల్ల రూరల్, మే 19: సిరిసిల్ల అర్బన్ పరిధి పెద్దూరు శివారులోని అపెరల్ పార్కు ప్రాంతంలో ఇసుక డంప్ చేశారు. సిరిసిల్లలో ఇసుక రవాణాకు పోలీసులతో పాటు రెవెన్యూ అధికారులు అంక్షలు విధించడంతో ఇసుక దొరకడం కష్టంగా మారింది. ఇసుకకు డిమాండ్ ఉండడంతో పెద్దూర్, సర్ధాపూర్‌కు చెందిన కొంత మంది ఇసుక స్మగ్లర్లు ఆదివారం గ్రామ శివారులో డంప్ చేసి రాత్రిపూట లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్థులు తెలిపారు. అధికారులు స్పందించి గ్రామ శివారులో ఉన్న ఇసుక డంప్‌లను సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కంకర దారిపై కష్టాలెన్నో?


రోడ్డుపై కంకర

ఎల్లారెడ్డిపేట, మే 19: ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట నుంచి గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట వరకు రహదారి పనులు కొనసాగుతున్నాయి. రూ 1.90కోట్ల నిధులతో తలపెట్టిన పనులు ఏడు నెలలుగా సాగుతూనే ఉన్నాయి. రోడ్డుపై కంకర తే లి ఉండడంతో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. కంకర రహదారిపై ప్రయాణించే వారు జల పైలం మరి.

ఘనంగా కొండస్వామి బ్రహ్మోత్సవాలు

మెట్‌పల్లి రూరల్, మే, 19 : మండలంలోని జగ్గసాగర్ గ్రామ శివారులోని కొండపై వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా బండలింగాపూర్ సంస్థాన్ నుంచి జగ్గసాగర్ ఆలయంలోని ఉత్సవ మూర్తులను తీసుకరావడం అనవాయితీగా వస్తోంది. ఉత్సవమూర్తులను డప్పు చప్పుల మధ్య ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిలో ఏర్పాటు చేసి శోభయాత్రగా గ్రామంలోని కొండస్వామి ఆలయానికి గంగపుత్రులు తీసుకొ చ్చారు. ఉత్సవమూర్తులను ఏర్పాటు చేసిన పురోహితులు అభిషేకాలు, అర్చనలు అలంకరణ, పూజలు, హారతి కార్యక్రమాలను జరిపారు. ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు, గంగపుత్రులు, భక్తులు పాల్గొన్నారు.


ఊరేగింపుగా ఉత్సవ మూర్తులను తీసుకొస్తున్న గంగపుత్రులు

పెళ్లి కాలేదని చెప్పి రెండో వివాహం

● పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు ● నిందితుడిపై కేసు

కరీంనగర్ క్రైం, మే 19 : తనకు తల్లిదండ్రులు లేరని, పెళ్లి కాలేదని అబద్ధాలు చెప్పి మొదటి భార్య ఉండగానే మళ్లీ వివాహం చేసుకుని యువతిని మోసం చేసిన వ్యక్తితో పాటు అతడి కుటుంబ సభ్యులపై కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. కొత్తపల్లి పోలీసుల వివరాల ప్రకారం కొత్తపల్లి మండలం సీతారాంపూర్‌కు చెందిన యువతి కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఆధ్యాపకురాలిగా పనిచేస్తున్నది. ఆమె తండ్రి మరణించగా సోదరుడు ఆమెకు వివాహ సంబంధాల కోసం 2021లో వావిలా లపల్లిలోని మ్యారేజ్‌బ్యూరోలో సంప్రదించాడు. హైదరాబాద్‌కు చెందిన ఒక సంబంధం వచ్చినట్లు, అబ్బాయి వివరాలను మ్యారేజిబ్యూరో నిర్వాహకులు బాధితరాలుకు ఇచ్చారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్న రాంనగర్‌లోని ముషీరాబాద్‌కు చెందిన సీహెచ్ వెంకట రాఘవేంద్రరావుతో సంప్రదింపులు జరపగా అతనికి వివాహం కాలేదని, తల్లిదండ్రులు లేరని చెప్పాడు. ఇద్దరు పరస్పరం ఇష్టప డ్డారు. ఈ మేరకు వెంకటరాఘవేంద్రరావు, అతని పిన్నిగా సత్యవతి అనే మహిళతో వచ్చి 2021 ఆగస్టు 25న కరీంనగర్‌లో వరపూజ చేసుకున్నారు. అదే సమయంలో 5 లక్షల నగదు, 2 తులాల బంగారనం వరకట్నం ఒప్పుకుని 50 వేల రూపాయలు ముట్ట జెప్పారు. పెళ్లికి ఎవరినీ ఆహ్వానించవద్దని వెంకటరాఘవేంద్ర కోరగా కుటుంబ సభ్యుల సమక్షంలోనే 2022 జూన్ 26న ఎల్ఎండీ లక్ష్మినర్సింహస్వామి దేవాలయంలో ఇద్దరు వివాహం చేసుకున్నారు. పెళ్లి అనంతరం హైదరాబాద్‌కు వెళ్లి రాంనగర్ ప్రాంతంలో గది అద్దెకు తీసుకుని ఉన్నారు. వారానికి రెండు మూడు రోజులు ఇంటి వద్ద ఉండి ఆఫీస్ పనిఉందని మిగతా రోజులు ఇంటికి వచ్చేవాడు కాదు. అనుమానం వచ్చి ఆరాతీ యగా ఉద్యోగం చేస్తున్న విషయం నిజమేనని వెల్లడైంది. వెంకటరాఘవేంద్ర ఆధార్‌కా ర్డు చిరునామా ఆధారంగా అతని ఇంటికి వెళ్ళగా అతని ఇంటిలో తల్లిదండ్రులు, ఇద్దరు సోదరులు, మొదటి భార్య ఉన్నారు. దీనిపై వెంకటరాఘవేంద్ర నిలదీయగా కులం పేరుతో దూషించి, చేతులతో కొట్టి బెదిరించాడని బాధితురాలు కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పంటపొలాల్లో అగ్ని ప్రమాదం

గంగాధర, మే 19: గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ శివారులో కోసిన వరిపొలంలో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. పశుగ్రాసం, పొలాలకు నీటి సరఫరా కోసం వేసిన పైపులు, విద్యుత్ వైర్లు కాలిబూడిదయ్యాయి. మం టలకు గాలి తోడవడంతో ఒక్కసారి వ్యాపించాయి. నాగిరెడ్డిపూర్‌కు చెందిన సిరికొండ మధు పొలంలో పర దాల్లో కుప్పపోసిన ధాన్యం, నాలుగు పరదాలు కాలి పోయినట్లు తెలిపారు. ఈ ఘటనలో సుమారుగా లక్ష ఆస్తినష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. మంటలు అంటుకున్న సమయంలో రైతులు వాటిని ఆర్పేందుకు కరెంటు మోటార్లను ఆన్ చేశారు. అయితే అదే సమయం లో విద్యుత్ సిబ్బంది మరమ్మతులు జరపడానికి కరెం టు నిలిపివేశారు. విద్యుత్ ఉంటే ప్రమాద తీవ్రత ఇంత ఉండేది కాదని రైతులు పేర్కొంటున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ లేక ఇబ్బందులు

కోనరావుపేట, మే 19: కొన్ని సంవత్సరాల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ వరద తాకిడికి కూలిపోయింది. సుమా రు ఏడు సంవత్సరాలు గడిచినా నిర్మాణం చేపట్టకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ ఏడు సంవత్సరాల క్రితం భారీ వర్షాల వల్ల వచ్చిన వరద తాకిడికి కూలిపోయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నిర్మాణం చేపట్టకపోవడంతో పశువులు లోపలికి వెళ్లి మొక్కలను ధ్వంసం చేస్తున్నాయి. అంతే కాకుండా ప్రహరీ లేకపోవడంతో సిబ్బంది, రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారు లు స్పందించి ప్రహరీ నిర్మాణం చేపట్టాలని మండలవాసులు కోరుతున్నారు.


కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ కార్యవర్గం

మెట్‌పల్లి, మే, 19 : మెట్‌పల్లి పట్టణం ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని జిల్లా గౌరవ అధ్యక్షుడు గాజంగి రాజమల్లయ్య, జిల్లా కోశాధికారి కంది చంద్రశేఖర్‌రావుల ఆధ్వర్యంలో సభ్యులు ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడుగా ఆరేళ్ల రవీందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దొంతుల చిన్నయ్యలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులు శాలువలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమిష్టిగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు బండి శంకర్, పెంట లింబాద్రి, హన్మండ్లు, సభ్యులు, పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ బోనాల జాతర



బోనాలతో వెళ్తున్న మహిళలు

మెట్‌పల్లి రూరల్, మే, 19 : మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాల జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రేణుక ఎల్లమ్మ ఆలయంలోని అమ్మ వారికి నిర్వహకులు అర్చనలు ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మ వారి దర్శనానికి మండలంలోని ఆయా గ్రామాల్లోని నుంచి భక్తులు బారులు తీరారు. అనంతరం భక్తులు భక్తి శ్రద్ధలతో బెల్లం అన్నంతో బోనంను తయారు చేశారు. తయారు చేసిన బోనం నెత్తిన ఎత్తుకొని పోతురాజుల నృత్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య బోనంతో శోభయాత్రగా ఆలయంకు బయలు దేరారు. భక్తులు బోనంతో ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మ వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, గీతకార్మికులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న అలయన్స్ క్లబ్ సభ్యులు

కోరుట్ల రూరల్, మే 19 : మండలంలోని కల్లూర్ మాడల్ స్కూల్‌లో పది ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆదివారం అలయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించి అభినందించారు. పాఠశాలలో పది ఫలితాలలో 10 జీపీఏ సాధించిన విద్యార్థి అశ్వితతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను అభినందించి మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బాల గంగాధర్ శాస్త్రి, ఇంటర్నేషనల్ అడ్వైసర్ కటకం రాజేం ద్ర ప్రసాద్, అలయన్స్ క్లబ్ సభ్యులు కటుకం సురేందర్, కైలాస నాగేశ్వర రావు, గోనే శ్రీహరి, సెక్రటరీ మల్లికార్జున్, పాటిల్ దరందీప్, బెల్లాల ఎల్లారెడ్డి, కటకం రాజశేఖర్, పిన్సిపల్ పూదరి నర్సయ్య పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి విరాళం అందజేత

జగిత్యాల, మే 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం సమీపంలో గల శివ గాయత్రి అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమానికి రూ. 10 విరాళాన్ని పలువురు దాతలు అందించారు. ఆదివారం పట్టణంలోని ఆశ్రమంలో నిర్వాహకులు సూరజ్ శివ శంకర్‌కు ప్రస్తుతం బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్న జగిత్యాల చిలుకవాడకు చెందిన ప్రణవి - కృష్ణసాగర్ దంపతులు రూ. 5 వేలు, జిల్లాలోని కోరుట్ల అల్లమయ్య గ్ట ప్రాంతానికి చెందిన క్యాతం లక్ష్మీ - వెంకటయ్య దంపతులు రూ. 5 వేలు నగదును విరాళంగా అందించారు. ఆశ్రమానికి విరాళం అందజేసిన దాతలకు ఆశ్రమ నిర్వహణ కమిటీ సభ్యులు గిరి నాగభూషణం, బాపురెడ్డి, సత్తయ్య, బాలె శంకర్, సుదర్శన్, గౌరి శంకర్, ప్రసాద్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి ఆంజనేయులు, రాధ, అశోక్, చక్రవర్తి, సందీప్ కుమార్, నవ్యశ్రీ, తిరుపల్లి రోజా, మణికంఠ పాల్గొన్నారు.

నృత్య పోటీల్లో కొడిమ్యాల వాసి ప్రతిభ



మెమొంటో అందుకుంటున్న హంసినిరెడ్డి

కొడిమ్యాల, మే 19 : మండల కేంద్రానికి చెందిన కొట్టాల హంసి రెడ్డి తాళ్లపాక అన్నమాచార్య జయంతిని పురస్కరించుకొని తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన అన్నమయ్య సంగీత నృత్యంలో ప్రతిభ కనపరిచి పలువురి మన్నలను పొందింది. హైదరాబాదులో ఇంటర్మీడియెట్ చదువుతున్న హంసినిరెడ్డి బిందెపై చేసిన నృత్యం పలువురు ఆహుతులను ఆకట్టుకుంది. హంసిని నాట్య ప్రతిభను గుర్తించిన నిర్వహకులు ప్రత్యేక మెమొంటోను అందించి అభినందించినట్లు ఆమె తండ్రి తిరుపతిరెడ్డి తెలిపారు.

మృతదేహాన్ని త్వరగా భారత్‌కు పంపించాలి

దుబాయి కంపెనీ ప్రతినిధులతో ప్రభుత్వ విప్ ఆది



దుబాయ్‌లో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, మే 19: జగిత్యాల జిల్లా భీమారం మండలం మోత్కురావుపేట గ్రామానికి చెందిన భూమళ్ల గణేష్ ఇటీవల దుబాయిలో అకాల మరణం చెందడంతో మృతదేహాన్ని త్వరగా భారత్‌కు పంపించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సదరు కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. దుబాయి పర్యటనలో భాగంగా మృతి చెందిన గణేష్ కంపెనీకి ఆదివారం వెళ్లి కంపెనీ క్యాంపస్‌కు వెళ్లి ప్రతినిధులతో మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. క్యాంపస్ బాస్ విజయ్‌తో కలిసి సదరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి గణేష్ మృతికి సంబందించిన రిపోర్టును త్వరగా సిద్ధం చేసి ఇప్పించాలని పోలీస్ అధికారులను విజ్ఞప్తి చేశారు. గణేష్ మృతి కేసును ఫాలో ఆప్ చేస్తున్న జీడబ్ల్యూఏసీ ఉపాధ్యక్షుడు కోరెపు మల్లేశ్‌తో కంపెనీ హెచ్ఆర్ టీమ్‌తో సమన్వయం చేసి మృతదేహాన్ని త్వరగా స్వగ్రామం పంపిం చేందుకు ఏర్పాట్లు చేయాలని కోరినట్లు తెలిపారు.

పీహెచ్‌సీల్లో కీలక పోస్టులు ఖాళీ

● వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం

● నిరుపేదలకు ఆరోగ్య కేంద్రాలే దిక్కు



కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

కథలాపూర్, మే 19 : నిరుపేద గ్రామీణ ప్రాంతాల ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే సందర్భంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే పెద్ద దిక్కుగా ఉన్నాయి. జ్వరం, జలుబు, ఇతరత్రా ఏ చిన్న వ్యాధి బారిన పడినా దగ్గరలో ఉన్న పీహెచ్‌సీలను పల్లె ప్రజలు ఆశ్రయించి చికిత్సలు పొందుతుంటారు. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కీలక పోస్టులను ప్రభుత్వాలు ఏళ్ళ తరబడి భర్తీ చేయకపోవడంతో వైద్యం సకాలంలో అం దని పరిస్థితి తలెత్తిందని ప్రజలు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు ఎన్ని సార్లు సమస్యను అధికారులకు విన్నవించుకుంటున్నా ఫలితం లేకుండా పోతోందని వాపోతున్నారు.

● పోస్టుల భర్తీలో విపరీత నిర్లక్ష్యం

మండలంలో అంబారిపేట (పాత), కథలాపూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కొనసాగుతున్నాయి. కథలాపూర్ పీహెచ్‌సీ పరిధిలో 8 గ్రామాలు, అంబారిపేట పరిధిలో 10 గ్రామాలు ఉన్నాయి. అంబారిపేట పీహెచ్‌సీ పరిధిలో ఉన్న గ్రామాలన్నీ గుట్టలను ఆనుకుని ఉన్న మారుమూల ప్రాంతాలే. పట్టణాలకు చాల దూరంగా ఉంటాయి. కథలాపూర్ పీహెచ్‌సీలో ఉన్న భూషణరావుపేట, కథలాపూర్, సిరికొండ గ్రామాల్లో హెల్త్ అసిస్టెంట్, రెండు ఏఎన్ఎం, రెండు సెకండ్ ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్, అంబారిపేటలో మూడు ఏఎన్ఎం, యుడీసీ వంటి కీలక పోస్టులు ఖాళీగానే ఉంటున్నాయి. గ్రామస్థాయిలో ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లే ప్రజారోగ్యం గురించి చైతన్య పరచడంలో కీలకం కాగా భర్తీకి మాత్రం నోచుకోవడం లేదు.

మరి కొద్ది రోజుల్లో వర్షాలు ఆరంభం కానుండగా వ్యాధులు విజృం భించే అవకాశం ఉంది. వరద నీరు వచ్చి పలు ప్రదేశాల్లో నిల్వ ఉండి మలేరియా, డెంగీ, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. ఈ వ్యాధులు ఎలా విజృంభిస్తాయనే విషయం నిరక్షరాస్యులైన కొందరు పల్లె ప్రజలకు తెలియదు కాబట్టి చైతన్య పరిచేందుకు సిబ్బంది కరువయ్యారు.

అంబారిపేట పీహెచ్‌సీకి నూతన భవనం మంజూరు కాగా పనులు నత్తనడకన సాగుతున్నాయని గ్రామస్థులు నిరసన వెలిబుచ్చుతున్నారు.

● ప్రజారోగ్యానికి ప్రథమ ప్రాధాన్యమివ్వాలి

మల్యాల మారుతి, సిరికొండ



ప్రభుత్వం ప్రజారోగ్యంకు ప్రథమ ప్రాధాన్యమివ్వాలి. పల్లె ప్రాంత ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలే వైద్య సేవలు అందిస్తున్నందు వల్ల సిబ్బందిని నియమించాలి. గ్రామాల్లో ఏ క్షణాన వ్యాధులు ప్రబలుతాయో తెలియని పరిస్థితి ఉంది. అందువల్ల ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేస్తే వైద్య సేవలు సకాలంలో అందడానికి అవకాశం ఉంటుంది.

● పల్లెల్లో చైతన్య శిబిరాలు నిర్వహించాలి

గంగం గంగారెడ్డి, కలికోట



వ్యాధులు ప్రబలకుండా యువత, మహిళలు, రైతులు, విద్యార్థులను భాగస్వాములను చేసి చైతన్య శిబిరాలు నిర్వహించాలి. డెంగీ, మలేరియా వంటి మహమ్మారి వ్యాధులు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాలు, ఉపకేంద్రాల్లో సిబ్బంది లేని కారణం గా ఏ వ్యాధి వచ్చినా విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుంది. దీంతో పల్లె ప్రజానీకం ఆర్థికంగా తీవ్ర నష్టాలకు గురవుతోంది.

దుబాయి ట్రావెల్ బ్యాన్ బాధితుడికి అండగా ఎమ్మెల్సీ

- బ్యాంక్ లోన్ మోసానికి గురైన యువకుడికి చేయూత



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వద్ద గోడు వెల్లబోసుకుంటున్న రాజేశ్ కుటుంబ సభ్యులు

జగిత్యాల, మే 19 (ఆంధ్రజ్యోతి): ఉపాధి నిమిత్తం ఎడారి బాట పట్టి ఓ ముఠా మాయమాటలు నమ్మి మోసపోయి దుబాయి దాటి వెళ్లకుండా ప్రయాణ నిషేదంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్న గొల్లపల్లి రాజేశ్‌కు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అండగా నిలిచారు. రాజేశ్ స్వగ్రామానికి రావడానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వంచే దుబాయిలోని భారత రాయబార కార్యాలయానికి వైర్‌లెస్ సమాచారం పంపేలా చేశారు. జగిత్యాల పట్టణంలోని కటికవాడకు చెందిన గొల్లపల్లి రాజేశ్ బతుకుదెరువు నిమిత్తం గత డిసెంబరులో ఆజాద్ వీసాపై దుబాయికి వెళ్లాడు. సరియైన ఉద్యోగం లేకపోవడంతో ఉపాధి ప్రయత్నాల్లో ఉన్న రాజేశ్‌ను ఒక ముఠా మోసపూరిత మాటలు చెప్పి నమ్మించింది. బ్యాంకు ద్వారా అప్పు తీసుకొని ఏదయినా వ్యాపారం చేయవచ్చని ఓ ముఠా సభ్యులు నమ్మించడంతో రాజేశ్ దుబాయిలోని బ్యాంకులో ఖాతాను తెరిచాడు. అనుమానస్పద బ్యాంక్ అకౌంట్ల గురించి దర్యాప్తు కోసం దుబాయి పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు దుబాయి వదిలి వెళ్లవద్దని రాజేశ్‌పై ట్రావెల్ బ్యాన్ (ప్రయాణ నిషేదం) విధించారు. దుబాయిలో బ్యాంకు మోసాల ముఠా ఉచ్చులో చిక్కిన రాజేశ్‌ను రక్షించి ఆదుకోవాలని ఆయన భార్య గొల్లపల్లి సుమలతతో పాటు కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి గోడును వెల్లబోసుకున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయం దృష్టికి తీసుకవెళ్లిన ఎమ్మెల్సీ తగిన సహాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా దుబాయిలోని ఇండియన్ కాన్సులేట్, డిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయానికి ఈనెల 18వ తేదీన వైర్‌లెస్ సమాచారం పంపించారు. ప్రస్తుతం దుబాయి నుంచి రాజేశ్‌ను జగిత్యాల పట్టణానికి తీసుకొని రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దుబాయి బాధితుడు రాజేశ్‌ను ఆదుకోవడానికి స్పందించిన జీవన్ రెడ్డికి సంబందిత కుటుంబ సభ్యులు, గల్ఫ్ సంక్షేమ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

రాజన్న ఆలయంలో అంతర్గత బదిలీలు

వేములవాడ టౌన్, మే 19: వేములవాడ ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న పలువురు అధికారులకు స్థానచలనం జరిగినట్లు ఆలయాధికారులు వెల్లడించారు. సూపరింటెండెంట్ నాగుల మహేష్‌కు ప్రింటింగ్ స్టేషనరీ, ఆడిట్, ఈ టికెటింగ్, కరీంన గర్ ఎస్ఆర్ఆర్ కల్యాణమండపం, ప్రచారం రథంతో పాటు ఆలయ చౌల్ట్రీస్‌ల బాధ్యతలు అప్పగించారు. జి నర్సింహామూర్తి సూపరింటెండెంట్‌కు ప్రసాదం తయారి కేంద్రంతో పాటు గోశాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. జూనియర్ అసిస్టెంట్ ఎల్ రాజేందర్‌కు అన్ని శాఖల రికార్డు మెంటనెన్స్‌తో పాటు గోశాల సెక్షన్‌ను, అసిస్టెంట్ అంజయ్యకు బద్ది పోచమ్మ ఆలయ అర్చన టికెట్స్ కౌంటర్ విభాగాన్ని కేటాయించినట్లు ఈవో ఆదివారం ఉత్తర్వులు అందజేశారు.

ఘనంగా పోలేరమ్మ బోనాల పండుగ

కోనరావుపేట, మే 19: కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో ఆదివారం గ్రామస్తులు పోలేరమ్మ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం మరుసటి రోజున ఈ పోలేరమ్మ బోనాల పండుగను ఆనవాయితీగా జరుపుకుంటున్నారు. గ్రామ మహిళలు బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య అమ్మవారి ఆలయానికి వెళ్లి కుటుంబ సభ్యులు పాడిపంటలు బాగుండాలని నైవేద్యం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

పూర్వ విద్యార్థుల సిల్వర్ జుబ్లీ వేడుకలు



ఉపన్యాసకులతో కలిసి పూర్వ విద్యార్థులు

కోరుట్ల, మే 19 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1996-99లో బీకాం విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సిల్వర్ జుబ్లీ వేడుకలను నిర్వహించుకున్నారు. పట్టణంలోని జీఎస్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనంగా ఏర్పడి మధుర జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. విద్యార్థులుగా ఉన్న సమయంలో వారు చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటు ఆనందనంగా గడిపారు. వారి విద్యాబోధన చేసిన ఉపన్యాసకులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న పూర్వ విద్యార్థులతో పాటు ఉపన్యాసకులను సన్మానించి అభినందించారు. ముఖ్య అథిగా పాల్గొన్న కామారెడ్డి సీఈవో రాజారాం మాట్లాడుతూ సామాజిక సేవ చేస్తూ గుర్తింపు పోందాలన్నారు. ప్రిన్సిపల్ వాసవి పూర్వ విద్యార్థులు తిరుపతి, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్, గంగా ప్రసాద్, శ్రీవాణి, కరుణశ్రీ, మాధవి, అనిత, కవిత, సుభాషిణి పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిర్లక్ష్యంలో తప్పెవరిది ?

పోలీసులను నిలదీసిన గ్రామస్థులు



గ్రామస్థులను శాంతింపజేస్తున్న పోలీసులు

మెట్‌పల్లి రూరల్, మే, 19 : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని సత్తక్కపల్లి గ్రామంలో చోటు చేసుకున్న విద్యుత్ సరఫరా వివాదంలో తలెత్తిన నిర్లక్ష్యంలో తప్పెవరిదని ఆదివారం గ్రామస్థులు నిరసనకు దిగారు. గ్రామంలోని వ్యవసాయ భూముల వెంట ఉన్న విద్యుత్ వైర్ల కింద పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించుట గురించి అధికారులకు తెలియజేశారు. ఈనెల 18న ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ సరఫరాను ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు గ్రామస్థులకు తెలిపారు. కానీ విద్యుత్‌ను ఒక గంట ముందుగా నిలిపివేయడంతో రైతులు తమ వ్యవసాయ క్షేత్రంలోని వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపట్టారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన యువకుడు విద్యుత్ అంతరాయాన్ని గంట ముందుగా ఎలా నిలిపివేస్తారని ఉన్నత అధికారులను ప్రశ్నించాడు. దీంతో ట్రాన్స్‌కో సిబ్బంది విద్యుత్‌ను యధావిధిగా పునరుద్ధరించారు. అదే సమయంలో కొమ్మలను తొలగిస్తున్న 76 మంది రైతులు విద్యుత్ షాక్ తగిలి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని అధికారులను నిలదీశారు. దీంతో గ్రామానికి చెందిన రాజేష్ అను యువకుడిని నిలదీయడానికి అదే రోజు రాత్రి గ్రామస్థులు ఇంటికి వెళ్లారు. దీంతో యువకుడు పోలీసులను ఆశ్రహించాడు. విషయం తెలుసుకున్న మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ తన సిబ్బందితో గ్రామంలో విచారణ చేపట్టగా జరిగిన సంఘటనలో రాజే ష్, విద్యుత్ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసులను నిలదీశారు. మెట్‌పల్లి సీఐ నవీన్ కల్పించుకుని గ్రామంలోని సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించాడు. పోలీసుల సూచన మేరకు రాజేష్ గ్రామస్థులకు క్షమపణాలు తెలపడంతో సమస్య సద్దుమనిగింది.

కర్షకుల కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్

● బీజేపీ నేత చెన్నమనేని వికాస్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న వికాస్‌రావు

కథలాపూర్, మే 19 : వరిధాన్యం కొనుగోళ్లు సాగక రైతాంగం ఆరిగోస పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కర్షకుల కష్టాలను పట్టించుకోవడం లేదని వేములవాడ నియోజకవర్గ బీజేపీ నాయకుడు చెన్నమనేని వికాస్‌రావు ఆరోపించారు. ఆదివారం మండలంలోని పోసానిపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొనుగోళ్లలో విపరీత జాప్యం జరుగుతుంటే కనీసం ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. తరుగు, తాలు, తప్ప పేరిట కోతలు విధిస్తుంటే ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై, రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ రైతు భరోసా ప్రభుత్వం కాదని బర్బాత్ సర్కారని అన్నారు. ఖరీఫ్ సీజన్ ఆరంభవుతున్న నేపథ్యంలో రైతులకు సకాలంలో రుణాలు అందించడంతో పాటు విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రైతు భరోసా పెట్టుబడి సాయం రు. 15 వేలు, పంటలకు రు. 500 బోనస్ ఇవ్వాలన్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలు పరచకపోతే ధర్నాలు, దీక్షలు, రాస్తారోకో వంటి నిరసనలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కంటె సత్యనా రాయణ, మాజీ అధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, జలంధర్‌రెడ్డి, ధర్మపురి జలందర్, మంగళి మహేశ్, ముస్కరి కిషోర్, ప్రసాద్, మల్యాల మారుతి, కాశోజి ప్రతాప్ ఉన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

పెగడపల్లి, మే 19 : రబీ వరి సాగుకు ముందు తమ పంటపొలాల్లో సేంద్రియ ఎరువుగా ఉపయోగపడే పచ్చిరొట్ట విత్తనాలు మండలంలోని మూడు ప్రాథమిక సహకార సంఘాలలో అందుబాటులో ఉన్నాయని ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారి వినీల ఒక ప్రకటనలో తెలిపారు. పెగడపల్లి, నంచర్ల, నందగిరి సహకార సంఘాలలో జీలుగ విత్తనాలు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని రాయితీ పోను 30 కిలోల సంచికి రూ.1116లు చెల్లించి పొందవచ్చ న్నారు. రైతులు పట్టాదారు పుస్తకం జిరాక్స్ పత్రంతో వచ్చి తీసుకెళ్లాలని వ్యవసాయాధికారి తెలిపారు.

అంజన్న చెంతకు వానరుడు



అంజన్నను పట్టుకున్న వానరుడు

కొడిమ్యాల, మే 19 : మండల కేంద్రంలో వాగు ఒడ్డున ఉన్న పురాతన శ్రీ ఆంజనేయస్వామి ఆలయం ముందున్న అంజన్న విగ్రహం చెంతకు వానరుడు చేరిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఆలయంలో నిత్య పూజలు జరుగుతుండగా హన్మాన్ దీక్షాపరులు ఉన్న సమయంలో ఆంజనేయస్వామి చెంతకు చేరిన వానరున్ని భక్తులు వారి సెల్ ఫోన్‌లలో బందించారు.

భారీ మెజారిటీతో అర్వింద్ గెలుపు ఖాయం

బీజేపీ పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్

మెట్‌పల్లి, మే, 19 : లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, ఎంపీ ధర్మపురి అర్వింద్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని పార్టీ పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు నమ్మక మన్నారు. కరోనా విపత్కరం సమయం నుంచి ప్రపంచం లోనే అతి పెద్ద ఉచిత ఆహార భద్రత పథకంతో 80కోట్ల మందికి బియ్యం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 4కోట్ల మందికి సొంతింటి కల, నిరుపేదలక ఉపాధి కల్పించడానికి ముద్రా, పీఎం స్వనిధి, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ. 6వేలుతో పాటు ఎకరానికి రూ. 18వేల సబ్సిడి ఎరువులు, అందించామన్నారు. దేశాన్ని మరింత అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని మరోసారి ప్రధానమం త్రి నరేంద్రమోదీని చేయడానికి భారీ మెజార్టీతో ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను ప్రజలు గెలిపిస్తున్నరని ధీమాను తెలి యజేశారు.

నేడు సామాజిక తనిఖీ కోఆర్డినేషన్ సమావేశం

కథలాపూర్, మే 19 : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు కొనసాగనున్న నేపథ్యంలో ఈ నెల 20న మండల పరిషత్ కార్యాలయంలో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు ఎంపీవో ప్రవీణ్ తెలిపారు. డీఆర్‌పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎస్ఆర్‌పీలు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని చెప్పారు. గ్రామాల వారీగా ఎంపిక చేసిన వాలంటీర్లతో కొలతలు వేసి తనిఖీలు చేపడతారని పేర్కొన్నారు.

జనంలోకి జాతీయ పక్షి

కొడిమ్యాల, మే 19: మండల కేంద్రంలోని పడమటివాడ రెడ్డి సంఘం, అయ్యప్పస్వామి ఆలయం, చింతల్లపల్లి రోడ్డు ఏరియాకు ఆదివారం తెల్లవారె సరికి జాతీయ పక్షి నెమలి వచ్చింది. రెడ్డి సంఘం సమీపంలోని వాటర్ ప్లాంట్ వద్దకు నెమలి రాగ తాగు నీటిని తీసుకపోవటానికి వచ్చిన వారు, ప్రజలు తిలకించారు.

ఫొటో వీడియో గ్రాఫర్స్ కార్యవర్గం

రాయికల్, మే 19: రాయికల్ మండల కేంద్రంలో ఆదివారం మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ కెమెరా క్లబ్ నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తాళ్ల సురేష్, గుగ్గిళ్ల రాజులు నియమితులయ్యారు, కోశాధికారిగా రాజేందర్ తో పాటు కార్యవర్గ సుభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గాన్ని షాలువాలతో సన్మానించారు.

సబ్సిడిపై పచ్చిరొట్ట విత్తనాలు

రాయికల్, మే 19: సబ్సిడిపై రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు రాయికల్ మండల వ్యవసాయాధికారి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 60 శాతం సబ్సీడిపై జీలుగ విత్తనాలు కావలిసిన వారు పట్టదారు పాసు పుస్తకాలతో కొనుగోలు కేంద్రాలకు రావాలని కోరారు. మండలంలోని ఆగ్రోస్ కేంద్రాలతో నాటు రాయికల్, భూపతిపూర్ పీఏసీఎస్ కేంద్రాల్లో విత్తనాలు అందుబాలులో ఉన్నాయని వివరించారు.